విజయనగరం
విశాలాంధ్ర
ఆదివారం 17, మార్చి 2024
6
పార్వతీపురం మన్యం



రసవత్తర పోరుకు రంగం సిద్ధం

-వైసిపి అభ్యర్థులు ఖరారు -టీడీపీ రెండు పెండింగ్

విశాలాంధ్ర విజయనగరం : విజయనగరం జిల్లా వైసిపి అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. అనుకున్నట్లుగానే సిట్టింగ్ లకు మరోసారి పోటీచేసే అవకాశం కల్పించారు. జిల్లాలో కొన్ని నియోజక వర్గాల అభ్యర్థులను అధిష్టానం మార్చే అవకాశంవుందని, ఆయా అభ్యర్థులు పక్క జిల్లాలో బరిలోకి దిగుతారనే మాట విన్పించింది. దీనితో పాటు డిప్యూటీ సిఎం రాజన్న దొర ఎంపి గా బరిలోకి దిగుతారనే ప్రచారమూ సాగింది. అక్కడ మరొక అభ్యర్థికి అవకాశం కల్పిస్తారని కూడా చర్చ జరిగింది. విజయనగరం నియోజక వర్గం లో బిసి నినాదం గట్టిగా విన్పించింది. అయితే ఊహాగానాలన్నింటికీ వైసిపి అధిష్టానం అభ్యర్థుల ప్రకటనతో తెరపడింది. ఇప్పటికే రాజాం లో నియోజక వర్గ ఇన్ఛార్జ్ గా తలే రాజేష్ నియమించిన వైసీపీ అధిష్టానం ఆయనకే పోటీ చేసే అవకాశాన్ని కల్పించింది. జిల్లా లో మిగిలిన అన్ని నియోజక వర్గాల్లో సిట్టింగ్ లే మరోసారి బరిలోకి దిగుతున్నారు. .ఇకప్రధాన ప్రతిపక్షమైన టిడిపి జిల్లాలో ఎస్ కోట,చీపురుపల్లి నియోజక వర్గాల మినహా మిగిలిన నియోజక వర్గ అభ్యర్థులను ప్రకటించింది. పొత్తులో భాగంగా నెల్లిమర్ల టికెట్ జనసేనకు కేటాయించారు. చీపురుపల్లి తోపాటు ఎస్ కోట అభ్యర్థులెవరనేది ఆ ఇంకా పార్టీ తేల్చలేదు. అభ్యర్థులను ప్రకటించే విషయంలో అధికారపార్టీ కంటే టిడిపి ఒక అడుగుముందే ఉన్నప్పటికీ చీపురుపల్లి, ఎస్ కోట అభ్యర్థుల విషయంలో ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది అధికార వైసిపి మాత్రం సింగిల్ లిస్ట్ తో అభ్యర్థులెవరనేది తేల్చి చెప్పింది. ఇప్పటికే ఇరు పార్టీల నాయకులు ప్రతినిత్యం ప్రజల్లో వుంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. వీరితో పాటు ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్ , బిజెపి అభ్యర్థులు కూడా బరిలోకి దిగుతున్నారు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే తమకు టికెట్ కేటాయించాలనే అభ్యర్ధనను తమ అధిష్టానం ముందుంచారు. తెలంగాణ లో విజయం , షర్మిల నాయకత్వంతో కాంగ్రెస్ నాయకులలోనూ కొత్తఊపు కనిపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాల ఆసరాతో బిజెపి నాయకులు ఈ సారి పోటీకి సిద్ధపడుతున్నారు.మొత్తం మీద ఈ సారి ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయనేది వాస్తవం.

ఎల్లారమ్మ జాతరకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జామిలో వెలసిన శ్రీఎల్లారమ్మ వారి జాతర సందర్భంగా ఈ నెల 17వ తేది ఆదివారం నాడు జామి నుండి కొత్తవలస, కొత్తవలస నుండి జామికి యాత్రికుల కొరకు ప్రత్యేక బస్సులు సాధారణ పల్లెవెలుగు చార్జీలతో మొత్తం 8 బస్సులు నడుపుచున్నట్లు ఎస్.కోట డిపో మేనేజర్ కె.రమేష్ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన శనివారం మాట్లాడుతూ ఈ ప్రత్యేక బస్సులు రెండు వైపుల నుంచి ఉదయం 05.30 గంటల నుండి నడుపబడతాయని చెప్పారు. జామి నుండి కొత్తవలసకు ఛార్జి రూ.30/- మాత్రమే. ప్రయాణీకుల రద్దీని బట్టి బస్సులు పెంచుతామని స్థానిక డిపో మేనేజర్ కె.రమేష్ వెల్లడించారు. కావున భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలసినదిగా ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ కోరారు.

గంట్యాడ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గంట్యాడ : మండలంలోని వసాది గ్రామ సమీపంలో కొత్త వెలగాడ జంక్షన్ వద్ద ఎదురు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో పచ్చిపులుసు ఈశ్వరరావు(53) మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎస్ఐ సురేంద్రనాయుడు అందించిన వివరాలు ప్రకారం ఎస్.కోట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఈశ్వరరావు తమ కుమార్తె వివాహానికి సంబంధించిన వస్త్రాలు తీసుకునేందుకు విజయనగరం వెళ్తుండగా కొత్తపాలెం నుండి వివాహానికి హాజరై తిరిగి తనవరం వెళుతున్న ముగ్గురు యువకులు బైక్ పై వచ్చి బలంగా ఢీకొనడంతో ఈశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందాడు. మిగతా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సీతం లో భారతదేశం బిఎస్ఎన్ఎల్ 3వ రీసెర్చ్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి సంబందించి బిఎస్ఎన్ఎల్ సహకారంతో బోస్ రీసెర్చ్ & ఇంక్యుబేషన్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.ఎన్.టి.యు, గురజాడ వైస్ ఛాన్సలర్ డా.కె.వెంకట సుబ్బయ్య పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రస్తుత సమాజంలో వున్న నైపుణ్యాభివృద్ధి లో బిఎస్ఎన్ఎల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎంత కీలకపాత్ర వహిస్తుందో వివరించారు. ఇదివరకే సీతం మరియు బిఎస్ఎన్ఎల్ సంస్థ మధ్య యం.ఓ.యు జరిగింద నీ,మెరుగైన ప్లేస్మెంట్ కోసం, ప్రయోగాత్మక శిక్షణ కోసం ఈ సెంటర్ ను ఏర్పాటు చేయటమైందని ఆ సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి.ఆడం పేర్కొనటం జరిగింది. ఇందులో భాగంగా డా.ఎం.సత్య ప్రసాద్, డి.జి.యం(విశాఖపట్నం) మాట్లాడుతూ ప్రస్తుతం మన భారతదేశంలో టి.సి.ఎస్, సి.డి.ఎస్.సి ఉపయోగించి మొబైల్ విడిభాగాలను తయారుచేస్తుందన్నారు. విద్యార్థులందరూ వినూత్న అలోచలనలతో ముందుకు రావాలని మరియు ఇది మొత్తం భారతదేశంలో మూడవ ఇంక్యుబేషన్ సెంటర్ పేర్కోన్నారు. సీతం హెచ్ఎం డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ నిరుద్యోగాన్ని తగ్గించేందుకు విద్యార్థులంతా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, గ్రామీణ నేపథ్యం వున్న విద్యార్థులు తమ స్వంత స్టార్టప్ లను ప్రారంభించడానికి ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పొందడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని,పారిశ్రామిక అవసరాలపై విద్యార్థులకు అవగాహనకు పారిశ్రామిక సందర్శనలను ఎప్పటికప్పుడు ప్లాన్ చేస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జిశశిభూషణరావు పేర్కొన్నారు. పరిశ్రమలలో డిమాండ్ కు అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలను ఇంక్యుబేషన్ సెంటర్లో ఆవిష్కరించి అమలు చేయవచ్చ న్నారు.కార్యక్రమంలో సీతం కళాశాల ఇ.సి.ఇ విభాగాధిపతి మరియు వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డాక్టర్ టి.డి.వి.ఎ.నాయుడు , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చెరువు కబ్జాచేసి కుల సంక్షేమ భవనం కడతారా...?

సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం స్థానిక శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్లు పక్కన ప్రభుత్వ చెరువులో కాపు కుల సంక్షేమ భవనం నిర్మాణానికి జిల్లా పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ఏ విధంగా భూమి పూజ చేశారని ...? ఏపీ వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వ చెరువులు, బందలు పరిరక్షించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు లు భవనానికి శంకుస్థాపన ఏ విధంగా చేస్తారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకర్రావు, రైతుకూలీ సంఘం వెలగాడు కృష్ణ డివైఎఫ్ఐ నాయకులు ఎ. సురేష్ లు ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ఓట్లు కోసం కుల రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. మీ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి నిర్మాణపనులకు సకాలంలోకాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించ కపోవడంతో అలజంగి లో పొట్నూరు లక్ష్మంనాయుడు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టు బాటు ధర ప్రకటించకపోవడంతో చేసిన అప్పులు చెల్లించలేక అనేకమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో జనపనార పరిశ్రమలు మూతపడంతో వేలాది మంది కార్మికులు రోడ్డును పడ్డారని, చెరుకు ఫ్యాక్టరీలు మూతపడటంతో చెరుకు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపిం చారు. గ్రోత్ సెంటర్లో పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని పంట భూముల్ని రైతులు గ్రోత్ సెంటర్ పరిశ్రమలకు ఇస్తే స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకా శాలు కల్పించలేదని ఆందోళన చేసిన కార్మికులకు అన్యాయంగా 45 రోజులు జైల్లో పెట్టారని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ ని అడిగి మున్సిపల్ కార్మికులు పార్కు చెరువు గట్టుపై విశ్రాంతి గదికి కార్మికులు పునాదులు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి వేస్తే ఎమ్మెల్యే తక్కువ కులం వాళ్ళని అక్కడ రేకుషెడ్ కట్టుకోకుండా పోలీసులతో తొలగించడం న్యాయమా...? ప్రశ్నించారు. అటువంటిది ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు లు ప్రభుత్వ చెరువు కప్పి సంక్షేమ భవనానికి భూమి పూజ చేయడం తీవ్రంగా ఖండించారు. ఏపి వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి ప్రభుత్వ చెరువులు కప్పి సంక్షేమ భవనానికి భూమి పూజ చేసిన ఎంపీ బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ లు పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తక్షణమే నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అన్ని ఆధారాలతో చట్ట ఉల్లంఘనకి పాల్పడుతున్న వారిపై కోర్టులో కేసులు వేస్తామని వారు హెచ్చరించారు.

అహంకార ధోరణి వీడి ప్రజల అవసరాలను తీర్చాలి

ఉమ్మడి అభ్యర్థి, అదితి విజయలక్ష్మి గజపతిరాజు

వైసీపీ నుండి టీడీపీలో కొన్ని కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: అహంకార ధోరణి వీడి ప్రజల అవసరాలను తీర్చాలని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు.విజయనగరం మండలం ముడిదాం గొల్లలపేట గ్రామానికి చెందిన మజ్జి శివ, చిట్టి ఆదినారాయణ, చెల్లూరు గౌరీశంకర్, తిరుపతి రావుతో పాటు సుమారు 80 కుటుంబాలు శనివారం పార్టీ కార్యాలయం అశోక్ గారి బంగ్లాలో తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువాతో ఆహ్వానించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో పైపైన మెరుగులు దిద్దడం కాదు అభివృద్ధి చేయాలన్నారు. మా తండ్రిగారైన పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు హయంలో ప్రజలకు మంచినీళ్ళు, విద్యుత్, విద్యా, వైద్యంవంటి సదుపాయాలు కల్పించారని తెలిపారు. ప్రజలకు అవసరాలను తీర్చే మంచి నాయకుడిని ప్రజలు ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఐవీపీ రాజు, కర్రోతు నరసింగరావు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, కంది మురళి నాయుడు, ఆల్తి బంగారు రాజు, ఈగల సత్య రావు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నేటి నుండి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి వార్షిక మహోత్సవాలు



విశాలాంధ్ర-చీపురుపల్లి: శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 26వ జాతర మహోత్సవాలు 17వ తేదీ(ఆదివారం)నుండి ప్రారంభం 26వ జాతరకు ముస్తాబైన అమ్మవారు ఆదివారం ఉదయం తెల్లవారు జామున ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లం చంద్రశేఖర్ దంపతులు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి తొలిపూజ జాతరను ప్రారంభించనున్నారు. చీపురుపల్లి సిఐ షణ్ముఖరావు ఎస్సై కేకేఆర్ కేకే కే నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేశారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలను కలక్కుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది ఆలయ ప్రాంగణం వద్ద ఆరోగ్య కేంద్రాలతో పాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేశారు. సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో చీపురుపల్లిలో భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. ఆకతాయిలు, నేరస్తులను దృష్టిలో పెట్టుకొని సీసీ కెమెరా ద్వారా నిఘా పెట్టి వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్, హెల్త్, ఎలక్ట్రికల్, ఫైర్ మొదలగువారిచే ఒకే చోట కంబైన్డ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏ చిన్న సంఘటన జరిగినా త్వరగా స్పందించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు జరుగుతుందన్నారు. నేరస్థులపై నిఘా ఉంచటానికి క్రైమ్ టీం కూడా ఏర్పాటు జరిగిందన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా చీపురుపల్లి దానికి అనుసంధానమైన రోడ్లలో వాహనాలు అనుమతిం చబడవని తెలిపారు. కావున వ్యక్తిగత పనిమీద వెళ్లవలసిన వాహనదారులు పోలీసు వారు సూచించిన విధంగా ప్రత్యామ్నాయ మార్గాలద్వారా ప్రయాణించి ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా తమ గమ్యస్థానానికి చేరుకోవాల న్నారు. రాయవలస జంక్షన్ నుండి పుర్రయవలస జంక్షన్ వరకు మార్చ్ 17 ,18, 19 తేదీల్లో మధ్యాహ్నం నుండి ఎటు వంటి వాహనాలు అనుమతించబడ వన్నారు. లావేరు నుండి చీపురుపల్లి మీదుగా విజయనగరం-రాజాం వెళ్లవలసిన బారి వాహనదారులు వెంకటాపురం జంక్షన్ వద్ద నుండి చీపురుపల్లి రాకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్ళవలెనన్నారు. నాగంపేట నుండి చీపురుపల్లి రావలసిన సాధారణ వాహన దారులు కాలువ గట్టు రహదారిగా రాయవలస జంక్షన్మీదగా చీపురుపల్లి చేరుకోవాలన్నారు. చీపురుపల్లి నుండి వెంకటాపురం, లావేరు వైపు వెళ్లవలసిన వారు రాయవలస నుండి కాలువ గట్టుమీదగా నాగంపేట చేరుకుని లావేరు, సుభద్రాపురం రోడ్డు చేరుకునే ప్రయత్నం చేయాలని తెలిపారు. విజయనగరం వైపు నుండి శ్రీకాకుళం వెళ్లవలసిన వాహనాలు గరివిడి బ్రిడ్జి వద్ద యూటర్న్ తీసుకొని ఫేకర్ ప్రక్కనుండి కోనూరు, ఆర్తమూరు మీదగా రణస్థలం హైవే వైపు చేరుకోవాలన్నారు. విజయనగరం నుండి రాజాం, పాలకొండ వైపు వెళ్లవలసిన అన్ని భారీ వాహనాలు గరివిడి బ్రిడ్జి కింద నుండి గర్భం, ఉత్తరావల్లి మీదగా రాజాం, పాలకొండ వైపు వెళ్లాలన్నారు. పండగలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు పోలీసు వారు తీసుకొని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. ఎటువంటి పుకార్లు గాని, వదంతులు గాని నమ్మకుండా భక్తులంతా భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని అదేవిధంగా పోలీసు వారికి సహకరించవలసిందిగా చీపురుపల్లి సీఐ కోరారు.

జనన మరణాల నమోదు తప్పనిసరి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జనన మరణాల నమోదు తప్పనిసరిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి అన్నారు. ఎన్నికల నిర్వహణ, తాగు నీటి సరఫరా, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య శాఖలపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన మరణాల చట్టం 2023 గత ఏడాది అక్టోబర్ 1వ తేదీ నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం విద్యా సంస్థలలో చేరుటకు, డ్రైవింగ్ లైసెన్స్ జారీకి, ఓటరు జాబితా తయారీకి, వివాహ నమోదుకు, ఉద్యోగాల్లో చేరుటకు, పాస్ పోర్ట్ జారీకి, ఆధార్ కార్డు జారీకి లేదా కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఏ ఇతర కార్యక్రమానికి అయినా విధిగా సమర్పించాలని స్పష్టం చేశారు. జనన మరణాలను 30 రోజుల్లో నమోదు చేయాలని, నమోదు చేసిన ఏడు రోజుల్లో ధృవీకరణ పత్రం జారీ జరుగుతుందని ఆయన అన్నారు. జనన మరణాల 30 రోజులు దాటి, ఏడాదిలోపు నమోదు చేసు కుంటే జిల్లా రిజిస్ట్రార్ గా వ్యవహరించే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నిబంధనల మేరకు జారీ చేస్తారని, ఏడాది తరువాత నమోదు చేస్తే నిబంధనల మేరకు కలెక్టర్ లేదా కలెక్టర్ అధీకృత అధికారిగా వ్యవ హరించే సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ జారీ చేస్తారని వివరించారు. దత్తత తీసుకున్నవారికి, అనాథలుగా ఉన్నవారికి, విడిచిపెట్టిన వారిని, సరోగసి విధానంలో జన్మించిన వారికి సంబంధిత దక్షత వహిస్తున్న వ్యక్తులు సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా తాగు నీటి ఎద్దడి ఎక్కడా తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్డిసి జి సూర్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బగాది జగన్నాథరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి కరుణాకర్, పాల్గొన్నారు.

వైసీపీలో మూడోసారి కళావతికి ఎమ్మెల్యే సీటు

విశాలాంధ్ర-సీతంపేట: వైసీపీ ప్రభుత్వంలో విశ్వసరాయ్. కళావతికి ఎమ్మెల్యేగా మూడో సారి సీటు రావటంతో పాలకొండ నియోజక వర్గం లో వైసీపీ శ్రేణులు పండగ చేసుకుంటున్నారు. నూతన ఉత్తేజంతో ఎమ్మెల్యే కళావతి గెలుపు దిశగా దూసుకుపోతున్నారు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, జగన్ చరిష్మాతో మూడోసారి హ్యాట్రిక్ గెలుపు తధ్యమని వైసిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కురుపాం మరింత అభివృద్ధిపథంలో..

ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: 2024 సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కే టికెట్ కేటాయించిన సందర్భంగా నియోజకవర్గంలో ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో శుభాకాంక్షలు తెలిపారు. మూడో సారి టికెట్ ఖరారు చేసి నందుకు మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కురుపాం నియోజకవర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చేయని అభివృద్ధి తనహాయాంలో వైసీపీ పాలన లో చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఐదు మండలాల్లో అనేక గిరిశిఖరాలకు బిటి రహదారి లు,జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి సౌకర్యాలు, నాడు ..నేడు పనులు తో ప్రభుత్వ పాఠశాలల్లో, సామాజిక ఆసుపత్రిలు కార్పొరేట్ స్థాయి అభివృద్ధి,జెఎన్టియు గిరిజన ఇంజనీరింగ్ కాలేజీ, అగ్రికల్చర్ ల్యాబ్ , గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు, పోలీసుస్టేషన్ లు తోపాటు గా అనేక పనులు తో కురుపాం నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టించామని, వందలు కోట్లు రూపాయలు తో ఇంటింటికీ సంక్షేమ పథకాలు ఎలాంటి సిఫార్సు లేకుండా పంపిణీ చేశారని 2024ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి కురుపాం మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

వైఎస్ఆర్ చేయూత లో మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఐదేళ్లపాటు జగనన్న పాలన సాగిందని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. గుమ్మ లక్ష్మీపురంలో నాల్గవ విడత రూ. 5 కోట్ల 57 లక్షలు, 2970 మహిళా సంఘాలకు చేయూత చెక్కులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె. దీనమయ్య, జడ్పిటిసి రాధిక, వైస్ ఎంపిపి నిమ్మక శేఖర్, బిసి రజక కార్పొరేషన్ డైరెక్టర్ జి గిరి బాబు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : విజయచంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పార్వతీ పురం నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం పార్టీలోని పలు పదవులను ఆయన భర్తీ చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం నియోజకవర్గం పొలిటికల్ మేనేజర్ గా వంగల దాలి నాయుడును, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులుగా గొర్లి వెంకట రమణారావును, నియోజకవర్గం తెలుగు యువత కమిటీ ప్రెసిడెంట్ గా సిగడాం భాస్కరరావును, పార్వతీపురం రూరల్ తెలుగు యువత అధ్యక్షులుగా చుక్క పోలినాయుడును నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ రోజు నుండి వారు వారి వారి బాధ్యతలను నిర్వర్తిస్తారన్నారు. ఆయన కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థిని, విద్యార్థులకు పార్వతీపురం మన్యం జిల్లాలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులలో వారి యొక్క హాల్ టికెట్ ను చూపించి పరీక్ష కేంద్రం వరకు ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చునని ఈ సౌకర్యము పరీక్షల తేదీలలో మాత్రమేవినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తెలిపారు.

గెడ్డలుప్పి - కొత్తవలస గ్రామాల మధ్య బిటి రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గెడ్డలుప్పి-సీతానగరం గ్రామాల మధ్య నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే జోగారావు శనివారం శంకుస్థాపన చేశారు. రూ .2.50 కోట్ల రూపాయలు నిధులతో సుమారు 3 కిలోమీటర్ల బిటి రహదారిను నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా చూడని తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జోగా రావు శంకుస్థాపన చేయడమేగాక సత్వరం నిర్మిస్తానని ఎమ్మెల్యే చెప్పడంతో ఆయనకు రుణపడి ఉంటామని కొత్తవలస, గెడ్డలుప్పి, బగ్గందొరవలస, బల్లకృష్ణాపురం, తామరఖండి గ్రామస్తులు తెలిపారు. తమ గ్రామాలకు వంతెనకూడా నిర్మించడంపట్ల వారు ఎమ్మెల్యే జోగారావుకు రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి తనను రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటన చేయడంతో ఎమ్మెల్యే జోగారావు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు మండల వైఎస్సార్సీపీ నేతలు, ప్రజా ప్రతినిదులు, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బలగ రవణమ్మ, జెడ్పీటిసి బాబ్జి, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ,సర్పంచులు తిరుపతి రావు, రెడ్డి అప్పలనాయుడు, ఎన్ రామకృష్ణ, నారాయణరావు, ఎంపీటిసిలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

18 నుండి పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-పార్వతీపురం : పదవ తరగతి పరీక్షలు ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని చెప్పారు. పదవ తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో పరీక్షల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రతీ పేజీపై క్యూ ఆర్ కోడ్ తో 10 ప్రశ్నా పత్రం ఉంటుందని, ప్రశ్నపత్రంపై విద్యార్థి రోల్ నంబరు, బార్ కోడ్, మొదటి పేజీలో మైక్రో లెటర్, ప్రతి పేజీపై నిలువునా మూడు చోట్ల యునిక్ డిజిటల్ నంబర్ ముద్రించి ఉంటుందని ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పరీక్షా కేంద్రాలను మొబైల్ ఫోన్ల నిషేధిత ప్రాంతంగా పరిగణించడం జరుగుతుందని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు . పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి 30వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలు మార్చి 18 నుండి 26వ తేదీ వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు 5,124 మంది బాలురు, 5,410 మంది బాలికలు వెరసి 10,534 మంది రెగ్యులర్ విద్యార్థులు., గతంలో ఉత్తీర్ణత కాని 664 మంది విద్యార్థులు కూడా హాజరు అవుతున్నారని చెప్పారు. మొత్తం 66 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారుల నియామకం జరిగిందని, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ నిషేధిత ప్రాంతంగా పక్కాగా అమలు చేస్తామని ఆయన చెప్పారు. ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలు మార్చి 18 నుండి 26వ తేదీ వరకు జరుగుతాయని, 712 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతారని., 493 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు అవుతారని చెప్పారు. 12 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలలకు "మై స్కూల్ మై ప్రైడ్" నినాదంతో దత్తత అధికారులను నియమించామని, ప్రతి వారం పాఠశాలను సందర్శించి మోటివేట్ చేశారని ఆయన అన్నారు. ఈ ఏడాది కూడా మంచి ఉత్తీర్ణత సాధించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, జిల్లా విద్యా శాఖ అధికారి జి. పగడాలమ్మ పాల్గొన్నారు.

రాజీయే ఉత్తమ మార్గం..

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



విశాలాంధ్ర-బెలగాం: కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే ఉత్తమ మార్గమని పార్వతీపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 51 కేసులు రాజీ పరిష్కారమయ్యాయి. సివిల్ కేసులు 9, మెయింటేనెన్స్ కేసులు 2, క్రిమినల్ కేసులు 35, చెక్ బౌన్స్ కేసులు 4, సారా కేసు 1, పిఎల్సి కేసు 1, బ్యాంక్ పిఎల్సి1 కేసులు రాజీ ద్వారా పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్ మాట్లాడుతూ కక్షిదారులు కేసులలో రాజీ పడటం వల్ల డబ్బు, సమయం వృధా కావని పేర్కొన్నారు. కేసులలో చిక్కుకుని కోర్టులలో కేసుల ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇరువురు కేసులను రాజీ చేసుకుని సుహృద్భావ వాతావరణాన్ని కలిగించి, మిగిలిన కక్షిదారులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఉన్నత న్యాయ స్థానం, హైకోర్టు వారి సూచనల మేరకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిని కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్జి సూచించారు. కేసుల వలన కోర్టుల చుట్టూ తిరిగితే ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, నష్టపోయిన డబ్బును, శ్రమను తిరిగి పొందలేమని జడ్జి అన్నారు. కోర్టులు కూడా వీలైనన్ని కేసులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్ కేసులను రాజీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ డి. సౌజన్య, బార్ కౌన్సిల్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు, అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

పీహెచ్సీని డీఈవో డాక్టర్ జగన్ మోహన్ రావు తనిఖీ



విశాలాంధ్ర-కొమరాడ: మారుమూల గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి,సత్వరమే చికిత్స అందజేసేలా సిబ్బంది దృష్టి సారించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు ఆదేశించారు. కూనేరు రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. పలు ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ఆరోగ్య తనిఖీల వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఓపి రికార్డులు తనిఖీ చేసి,ల్యాబ్ లో జ్వర నిర్ధారణ పరీక్షలు,వాటి నివేదికలను పరిశీలించారు. మలేరియా,డెంగ్యూ మొదలగు జ్వరాలు నమోదు అయితే క్షేత్ర స్థాయిలో ఏ విధంగా పర్యవేక్షణ చేస్తున్నారు,చేపడుతున్న నివారణ చర్యల వివరాలపై ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య సహయకులను ఆరా తీశారు. అనంతరం డాక్టర్ జగన్ సిబ్బందితో సమీక్ష జరిపి క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సర్వే ఏ మేరకు చేపడుతున్నారని ఆ యా సెక్రటేరియట్ గ్రామాల వారీగా ఆరా తీశారు. వెల్నెస్ కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆ పరిధిలో ఉండే గ్రామాల ప్రజలకు అక్కడ అందుబాటులో ఉండే వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్స వారికి అందజేయాలని ఆదేశించారు.ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు వెల్నెస్ కేంద్రంలో వైద్యసేవలు మరింత ఆవస్య కమని అన్నారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయి సిబ్బంది ఎప్పటికపుడు ఆరోగ్య సర్వే చేపట్టాలన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో గాని,చికిత్స అందజేయడంలో గానీ జాప్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనా రాయణ, వైద్యాధికారి డాక్టర్ బి.శామ్యూల్, సిహెచ్ఓ బంగారుబాబు, సూపర్ వైజర్స్ కృష్ణ శారద,బద్రి నారాయణ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కెజిబివి విద్యార్థులు కు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన కొత్త కోట బ్రదర్స్..

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం కస్తూరిబా యి బాలికా విద్యాలయంలో పది పరీక్షలు కు సిద్ధం గా ఉన్న నలభై మంది విద్యార్థులు కు తమ తండ్రి కొత్త కోట నారాయణ మూర్తి జ్ఞాపకార్థం సురేష్ కుమార్, రవీంద్ర కుమార్ లు పరీక్ష మెటీరియల్ (అట్ట, పెన్నులు, పెన్సిల్, స్కేల్)ను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా ఏదో ఒక పాఠశాల విద్యార్థులు కు పరీక్ష లకు అవసరమైన అన్ని పంపిణీ చేస్తున్నామని అందులో భాగం గానే కెజీబివిలో ఈరోజు పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రిన్సిపాల్ కిరణ్ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల నగారా మోగింది...

- అభ్యర్థుల ప్రకటన ముగిసింది...
- ప్రచారానికి శ్రీకారం చుట్టిన పార్టీలు
- మన్యం జిల్లాల్లో నాలుగు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటన చేసిన వైసీపీ
- టీడీపీ నుండి ముగ్గురు అభ్యర్థుల ప్రకటన
- పాలకొండకోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు

విశాలాంధ్ర-పార్వతీపురం: ఎన్నికల నగారా మోగింది... వైఎస్సార్సీపీ అధినేత జిల్లాలో నాలుగు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. టీడీపి అదినేత ముగ్గురు అభ్యర్థులను ప్రకటించి పాలకొండ అభ్యర్థి ప్రకటన చేయకపోవడంతో దీనికోసం ఆశావాహులు ఎదురు చూస్తున్నారు.దీన్ని జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మే 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీలు ఎన్నికల ప్రచారానికి రంగంసిద్ధం చేస్తున్నారు.ఇప్పటికీ పెద్దఎత్తున ప్రచారం జరిగిన శనివారం ఎన్నికల నగారా అధికారికంగా మోగడంతో ఆదివారం నుండి ప్రచారాన్ని ఉధృతం చేయనున్నారు.ఇదిలా ఉండగా పార్వతీపురం మన్యంజిల్లాలోగల పార్వతీపురం, సాలూరు, కురుపాం పాలకొండ శాసనసభ నియోజకవర్గాల్లో మూడునియోజకవర్గాలు ఎస్టీలకు,పార్వతీపురం నియోజకవర్గం ఎస్సీకు రిజర్వ్ అయిన సంగతి తెలిసిందే.పార్వతీపురం శాసనసభ నియోజక వర్గంలో వైఎస్సార్సీపీ తరుపున సిటింగ్ ఎమ్మెల్యే జోగారావు రెండోసారి వైఎస్సార్సీపీ తరుపున పోటీచేస్తున్నారు. 2019లో వైఎస్సార్సీపీ తరుపున పోటీ చేసిన అలజింగి జోగారావు టీడిపి అభ్యర్థి బొబ్బిలి చిరంజీవులపై 24వేల 199 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.2019లో ఎమ్మెల్యే జోగారావుకు75వేల 304ఓట్లు రాగా టీడీపీ తరపున పోటీచేసిన బొబ్బిలి చిరంజీవులకు 51వేల105ఓట్లు వచ్చాయి. నేడు 2024లో వైఎస్సార్సీపీ తరుపున జోగారావు రెండోసారి పోటీ చేస్తుండగా టీడీపీ, జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థిగా బోనెల విజయ్ చంద్ర మొదటిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సాలూరు నియోజక వర్గం(ఎస్టీ) ను పరిశీలిస్తే సిటింగ్ ఎమ్మెల్యే పి. రాజన్న దొర 2004 ,2009,2014,2019 ఎన్నికల్లో పోటీచేసి నేడు 2024లో కూడా ఆయనే వైఎస్సార్సీపీ తరుపున పోటీ చేస్తున్నారు.2004లో టీడీపీ అభ్యర్థి ఆర్ పి భంజదేవ్ పై ఓటమి చెందిన కోర్టు తీర్పుతో 2007లో ఆయన మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. అప్పటి నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నేడు (2024లో) నాలుగోసారి ఎమ్మెల్యేగా వైఎస్సార్సీపీ నుండి పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీఅభ్యర్థి ఆర్ పి భంజదేవ్ కు 58వేల 401ఓట్లు రాగా వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీచేసిన రాజన్నదొరకు 78వేల 430ఓట్లు వచ్చాయి.20వేల 029 ఓట్ల మెజారిటీతో రాజన్న దొర గెలుపొందారు.నేడు రాజన్న దొర వైఎస్సార్సీపీ తరుపున పోటీ చేస్తుండగా,ఇక్కడ గుమ్మడి సంధ్యారాణి టీడీపీ, జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఆమె రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కురుపాం నియోజకవర్గం (ఎస్టీ)నుంచి ఎమ్మెల్యేగా సిటింగ్ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి 2014,2019లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేగా గెలుపొంది, నేడు మూడోసారి వైఎస్సార్సీపీ తరుపున పోటీ చేస్తున్నారు.2019ఎన్నికలలో పుష్పశ్రీవాణికు 74వేల 527ఓట్లు రాగా టీడీపి అభ్యర్థి నరసింహ ప్రియా థాట్రాజ్ కు 47వేల 925ఓట్లు వచ్చాయి. దీంతో 26వేల 602ఓట్ల మెజారిటీతో వైఎస్సార్సీపీ అభ్యర్థి పుష్ప శ్రీవాణి గెలుపొందారు. వరిసుగా మూడోసారి వైఎస్సార్సీపీ తరుపున ఎమ్మెల్యేగా పుష్పశ్రీవాణి పోటీ చేస్తుండగా, టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడిఅభ్యర్థిగా తోయక జగదీశ్వరి మొదటిసారి పోటీచేస్తున్నారు. మన్యం జిల్లాలో 4వ శాసనసభ నియోజక వర్గం పాలకొండ(ఎస్టీ) నుండి వరుసుగా మూడోసారి వైఎస్సార్సీపీ తరుపున విశ్వసరాయి కళావతి పోటీ చేస్తున్నారు. ఆమె 2014,2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణపై గెలుపొందారు.2019 ఎన్నికలో వైఎస్సార్సీపీ తరుపున పోటీచేసిన కళావతికి 72వేల 054 ఓట్లు రాగా, టీడీపి తరపున పోటీ చేసిన నిమ్మక జయకృష్ణకు 54వేల 074ఓట్లు వచ్చాయి. దీంతో 17వేల 980ఓట్లు మెజారిటీతో కళావతి గెలుపొందారు.పార్వతీపురం మన్యం జిల్లాలో 2019 ఎన్నికల్లో నాలుగు ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా వైఎస్సార్సీపీ నుండే గెలుపొందారు.2014లో పార్వతీపురంలో టీడీపీ గెలవగా, మిగిలిన మూడు నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులే గెలుపొందారు. నేడు (2024) జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నాలుగు నియోజకవర్గాలలో నువ్వా నేనా అన్న రీతిలో ఎన్నికలు ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న అరకు పార్లమెంటు (ఎస్టీ)కు సంబందించి 2014లో వైఎస్సార్సీపీ తరుపున పోటీచేసిన కొత్తపల్లి గీతకు 4లక్షల 13వేల 191 ఓట్లు రాగా, టీడీపీతరపున పోటీచేసిన గుమ్మడి సంధ్యారాణికు 3లక్షల 21వేల 793ఓట్లు రాగా 91వేల 398 ఓట్లు మెజారిటీతో వైఎస్సార్సీపీ అభ్యర్థి గీత గెలుపొందారి.2019 ఎన్నికలో వైఎస్సార్సీపీ తరుపున పోటీ చేసిన గోడ్డేటి మాధవికి 5లక్షల 62వేల 190ఓట్లు రాగా, టీడీపీతరుపున పోటీచేసిన కిషోర్ చంద్ర దేవ్ కు 3లక్షల 38వేల 101ఓట్లు రాగా వైఎస్సార్సీపీ అభ్యర్థి మాధవి 2లక్షల 24వేల 089ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నేడు 2024లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరుపున ఎంపీ అభ్యర్థిగా శెట్టి తనూజరాణిను అదినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రకటన చేశారు. ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా ఇంకా ఎవరినీ ప్రకటన చేయకపోవడంతో ఆశావాహులు ఎదురు చూస్తున్నారు.మాజీ ఎంపి కొత్తపల్లి గీతను ఎంపి అభ్యర్థిగా ప్రకటన చేస్తారని తెలుస్తోంది.

ఎస్.కోట నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా 'కడుబండి శ్రీనివాసరావు'

ముఖ్యమంత్రి ఆశీస్సులతో రెండోసారి ఎమ్మెల్యేగా పోటీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న 2024 సాధారణ ఎన్నికల్లో శృంగవరపుకోట నియోజకవర్గం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కడుబండి శ్రీనివాసరావు రెండవ దఫా పోటీ చేయబోతున్నారు. కడుబండి శ్రీనివాసరావు కొత్తవలస శివారున ఇల్లు నిర్మించుకుని నియోజకవర్గంలో స్థిర నివాసం ఉంటున్నారు. కడుబండి 13-07-1966వ తేదీన గజపతినగరం నియోజకవర్గంలోని దత్తిరాజేరు మండలం, గుచ్చిమి గ్రామంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు రామినాయుడు, సింహాచలం. దత్తిరాజేరు మండలం, మరడాం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం విజయనగరంలోని మహారాజ కళాశాలలో, కాకినాడ (జెఎన్టీయూ-కె)లో బీటెక్ (ఈసీఈ), యూనివర్సిటీ ఇన్ టెక్సాస్ (అమెరికా)లో ఎం.టెక్ (కంప్యూటర్ సైన్స్) పూర్తి చేసి..అమెరికాలో గల ప్రఖ్యాత సాఫ్ట్వేర్ కంపెనీల్లో 25 ఏళ్ల పాటు ఉన్నతోద్యోగాలు చేశారు. అలాగే సాఫ్ట్వేర్ బిజినెస్ కూడా చేపట్టి కడుబండి సక్సెస్ అయ్యారు. అలాగే కొత్తవలసలోని బోదల వారి కుటుంబానికి చెందిన డాక్టర్ మధును వివాహం చేసుకున్నారు. కుమార్తె అనీషా, కుమారుడు నీరజ్ ఈయన సంతానం. ఈయన భార్య మధు అమెరికా దేశంలో ప్రముఖ క్యాన్సర్ స్పెషాలిటీ (అంకాలజిస్ట్) వైద్యులుగా సేవలందిస్తూ పేరు గడించారు. అమెరికాలో స్థిరపడ్డ కడుబండి ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో ఉద్యోగం వదిలి తన సొంత నియోజకవర్గం అయిన గజపతినగరం నుండి 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున, 2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి రెండుసార్లు ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో శృంగవరపుకోట నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి సుమారు 11వేల ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి కోళ్ల లలితకుమారిపై కడుబండి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం కొత్తవలస శివారున అత్తవారి (బోదల) కుటుంబీకులు ఇచ్చిన స్థలంలో ఇంటిని నిర్మించుకుని ఇక్కడే స్థిర నివాసం ఏర్పర్చుకున్నారు. అవినీతి రహిత పాలన అందిస్తున్న ఎమ్మెల్యేల్లో ఒకరుగా, గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో అత్యధిక ఇళ్లను సందర్శించిన ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావు రాష్ట్రంలో పేరు గడించారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో చనువుగా మాట్లాడుతారు. ఈయన పదవీకాలంలో ఇటు నాయకులు, అటు అధికారులు, ఉద్యోగులపై పెద్దగా ఎవరిమీద కోప్పడింది లేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కడుబండికి సాన్నిహిత్యం ఉంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కడుబండి శ్రీనివాసరావు మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బెస్ట్ ఆఫ్ లక్ కడుబండి శ్రీనివాసరావు సర్ అంటూ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

చీఫ్ సూపరింటెండెంట్ ఎన్.వెంకట రమణ

విశాలాంధ్ర-దాడంగి : పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసామని చీఫ్ సూపరింటెండెంట్ ఎన్.వెంకట రమణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 159 మంది, బాలయోగి గురుకుల పాఠశాలలో 189 మంది విద్యార్థులు పరీక్షల వ్రాయు నున్నారు. బాలయోగి గురుకుల పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్ గా శ్రీధర్ రావు, డిఓగా కామేశ్వరరావులను నియమించారు. పరీక్ష ప్రశాంతంగా జరిగెందుకు అందరూ సహకరించాలని వారు కోరారు.

ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలంలోని అక్కివరం ఆదర్శ పాఠశాలలో 2024 -25 సంవత్సరం విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు శనివారం ఒక ప్రకటన విడుదల చేసినారు ఈ సందర్భంగా వారు వివరాలు తెలియజేశారు అప్లికేషన్ ఆన్లైన్లో ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ నందు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు రుసుము ఓసి మరియు బీసీ లకు ఫీజు 150 రూపాయలు ఎస్సీ మరియు ఎస్టీ ఫీజు 75 రూపాయలు చొప్పున చెల్లించాలని దీనికి గాను గడువు తేదీ 3 -3 -2024 నుండి 31-3-24 వరకు దరఖాస్తులు స్వీకరణ ఉంటుందని పరీక్ష తేదీ 21-4-24 లో నిర్వహిస్తారని పరీక్ష కేంద్రం ఆదర్శ పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని ప్రవేశ అర్హత 2023 -24 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువుతూ ఆరవ తరగతికి ప్రమోషన్ అర్హత పొంది ఉండాలని తెలిపారు వయస్సు ఓబిసి వారికి 1 -9 -2012 నుంచి 31 -8 -2014 మధ్య పుట్టి ఉండాలని ఎస్సీ ఎస్టీ వారు 1 -9 -2010 31 -8 -2014 మధ్య పుట్టి ఉండాలని తెలిపారు.

చెట్టు పైనుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం: ఒక వ్యక్తి చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందాడని హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాయుడు వలస గ్రామానికి చెందిన మచ్చ నారాయణరావు 46 శనివారం ఉదయం సమీపంలో ఉన్న కల్లాల వద్దకు భార్య రాజ్యలక్ష్మితో కలిసి చింత బొ ట్టలు ఏరేందుకు వెళ్లాడు. నారాయణ రావు చింత చెట్టు ఎక్కి బో ట్టలు దులుపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద జారి పడిపోయాడు. ఈ విషయం గుర్తించిన భార్య బంధువుల సహాయంతో ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో నారాయణరావు మృతి చెందాడు. నారాయణరావుకు ఇద్దరు పిల్లలు కలరు. మృతుడు హైదరాబాదులో చక్కెర కర్మాగారంలో పనిచేస్తున్నాడు. ఇటీవల సెలవులపై ఇంటికి వచ్చాడు. భార్య రాజ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

ఐదోసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సాలూరు శాసనసభ స్థానానికి వైకాపా అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రాజన్నదొరకు వైసీపీ అధిష్టానం మరోమారు టికెట్ కేటాయిస్తూ జాబితా ప్రకటించింది. విద్యావంతుడు, రాజన్నదొర రాజకీయ ప్రస్థానం 2004 ఎన్నికలలో సాలూరు శాసనసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేయడంతో ప్రారంభమయింది.ఆ ఎన్నికలలో తెదేపా అభ్యర్థి ఆర్.పి.భంజ్దేవ్ చేతిలో స్వల్పతేడాతో ఓటమి చెందారు.ఆ తరువాత భంజ్దేవ్ గిరిజనుడి కాదని న్యాయపోరాటం చేశారు.భంజ్దేవ్ గిరిజనుడి కాదని 2006 లో కోర్టు ప్రకటించడంతో పాటు ద్వితీయ స్థానంలో ఉన్న రాజన్నదొర ను ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు ప్రకటించింది. 2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపున, 2014,2019 ఎన్నికలలో వైసీపీ తరపున పోటీచేసి విజయం సాధించారు. 2024 ఎన్నికలలో కూడా వైకాపా తరుపున బరిలో నిలుస్తున్నారు.2024 ఎన్నికలలో అరుకు ఎంపిగా పోటీ చేయాలనే కోరికను ఆయన పలుమార్లు పార్టీ అదిష్టానంతో పాటు కార్యకర్తల సమావేశాలలో వెలబుచ్చినప్పటికీ వైసీపీ అధిష్టానం రాజన్నదొర ఎమ్మెల్యేగా పోటీ చేస్తే సాలూరులో ఈ పర్యాయం కూడా ఖచ్చితంగా విజయం సాధిస్తామని భావించి ఆయనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినట్టు తెలుస్తుంది.మూడు సార్లు ఎన్నికలలో విజయం సాధించి హాట్రిక్ నమోదు చేసిన రాజన్నదొర మరొక మారు బరిలో నిలిచి విజయధంకా మోగిస్తారని వైకాపా శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారు.

పీడిక రాజన్నదొర పుట్టిన తేది..01-06-1964,
విద్యార్హతలు...బిఏ(ఇంగ్లీష్) ఎంఏ (పొలిటికల్ సైన్స్),
స్వగ్రామం:- మద్రివానివలస,మక్కువ మండలం,
తల్లిదండ్రులు:(లేట్)పీడిక లక్ష్మణదొర (మాజీ ఎంపిపి,మక్కువ), రోజమ్మ (లేట్),
భార్య:- రోజమ్మ(ప్రభుత్వ ఉపాధ్యాయులు), ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు.

గుంప ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కొమరాడ: జంజావతి నాగావళి నదుల మధ్యలో వెలిసిన గుంప సోమేశ్వర స్వామి ఆలయ ఉంది కొన్ని సంవత్సరాల నుండి ఈ ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని శనివారం ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎంపీపీ శెట్టి శ్యామల జడ్పిటిసి ద్వారపురెడ్డి లక్ష్మి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు . శనివారం గుంప ఆలయ ప్రాంగణంలో ఆలయం చుట్టూ రిటర్నింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి కృషితో రాష్ట్ర దేవాదాయ శాఖ నుంచి కోటి రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆలయ ప్రాంగణం నది వరద పోటుకు గురై కొట్టుకుపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆలయం చుట్టూ రిటర్నింగ్ వాలు ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయానికి అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఎప్పటికీ ఆలయంలో పలు అభివృద్ధి పనులు స్వచ్ఛంద సంస్థ సహకారము దాతలు సహకారంతో పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. కాపారపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిధులు సమకూర్చి ఆలయం చుట్టూ నీరు రాకుండా చిన్న గట్టు కట్టడంతో ఆలయ ప్రాంగణం వరకు వాహనాలు వెళ్లేందుకు అవకాశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం దేవదశాక ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి పనులు సరవేగా జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. పనులు వేగంగా ప్రారంభించి వర్షాకాలం నాటికి పూర్తి చేసేందుకు కృషి చేయాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్దన వైసీపీ నాయకులు శెట్టి మధుసూదన్ రావు కోటిపాము సర్పంచ్ సుంకరి సుగుణ, ఎంపీటీసీ కే పార్వతి దలై పేట సర్పంచ్ సురేష్ ఆలయం ఈవో ప్రసాద్, వైసిపి నాయకులు భాస్కరరావు, అర్చకులు దేవి బాబు, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

లెండి కళాశాల 16 వ వార్షిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ: విజయనగరం జిల్లా జొన్నాడలో లెండి ఇంజినీరింగ్ కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జే ఎన్ టీ యు గురజాడ విజయనగరం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య, మరియు ఉదయకాంత్ రెడ్డి ఎన్, జిఎం-గ్లోబల్ టాలెంట్ అక్విజిషన్- సాద్విన్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. డా.వెంకటసుబ్బయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇంజనీరింగ్లో స్వశక్తితో ముందడుగు వేయాలని, అందుకోసం ప్రయోగాత్మకంగా, పరిశోధనాత్మకంగా విద్యాబోధన సాగాలని, ప్రతిఒక్కరూ నైపుణ్యాలను పెంపొందించుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ ప్రక్రియలో విజయాలు, అపజయాలు రెండూ ఉంటాయని, ధైర్యసాహసాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఉదయ్కాంత్ రెడ్డి ఎన్ యువ గ్రాడ్యుయేట్లకు ఉల్లాసమైన అభ్యాసం ఒక ఉత్తమ సాధన అని సూచించారు. సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వి రామారెడ్డి వార్షిక నివేదికను చదివి ఈ విద్యా సంవత్సరంలో అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచిన అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు. సమావేశంలో సంస్థ చైర్మన్ పి. మధుసూదనరావు మాట్లాడుతూ కేర్ కెరియర్ క్యారెక్టర్ నినాదంతో నిరంతర విద్యా ప్రక్రియతో లెండి కళాశాలను 16 సంవత్సరాలుగా ముందుకు తీసుకెళ్లిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బందిని అభినందించారు. సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ లెండి కాలేజీలో ఉద్యోగాలు కల్పించేందుకు ప్లేస్మెంట్ సెల్ కృషి, ఎం ఓ ఓ సి ఎస్ కోర్సులు, ఎన్ పి టి ఈ ఎల్ సి కోర్సులు, వర్చువల్ ఇంటర్న్షిప్, పారిశ్రామిక సందర్శనలు, గెస్ట్ లెక్చర్లు, వర్క్షాప్లు మరియు స్టూడెంట్ హ్యాక్థాన్లు నిర్వహించడం వలన సాంకేతిక నైపుణ్యం సాధ్యమని తెలిపారు . ఇన్స్టిట్యూట్ వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని, ఉజ్వల భవిష్యత్తును సాధించడంతోపాటు ప్రస్తుత కార్పొరేట్ వాతావరణంతో పోటీ పడుతున్న అధ్యాపకులు మరియు విద్యార్థులను అభినందించారు. విద్యార్థి ప్రెసిడెంట్, బి. పవన్ కృష్ణ 4 సి ఎస్ ఐ టి అకడమిక్ ఎదుగుదలకు అద్భుతమైన సౌకర్యాలను అందించినందుకు మేనేజ్మెంట్ మరియు ప్రిన్సిపాల్కి కృతజ్ఞతలు తెలిపారు. క్యాంపస్ లోపల వెలుపల వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారి నైపుణ్యాభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు అధ్యాపక బృందాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని అతను తోటి విద్యార్థులను ప్రోత్సహించాడు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు. పీహెచ్డీలు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల వార్షిక సంచికను ముఖ్యఅతిథులు విడుదల చేశారు. వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు యాజమాన్యం బహుమతులు అందజేశారు. కళాశాల చైర్మన్ పి.మధుసూదన్ రావు, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ & కరస్పాండెంట్ కె. శివ రామ కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వి రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, వైస్ ప్రిన్సిపల్ అకడమిక్స్ ప్రొ.కె.వి. నరసింహం, ప్లేస్మెంట్ డీన్.జి . ప్రకాష్ బాబు వివిధ విభాగాల అధిపతులు డా.ఎ.రామారావు, డా. ఎం.రాజన్ బాబు, డా.ఆర్.రాజేంద్ర, డా.కె. సుబ్బరామయ్య, డా.సతీష్ పూజారి, డా.పి.దుర్గా శైలజ, జి.సతీష్, డా.వి.వరప్రసాద్, అన్ని విభాగాల

వైభవంగా ఎల్లారమ్మ తొలేళ్ళ ఉత్సవం

పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ

విశాలాంధ్ర-జామి: జామి శ్రీఎల్లారమ్మ తల్లి జాతరలో ముఖ్యఘట్టమైన తొలేళ్ళ ఉత్సవాన్ని శనివారం అత్యంత వైభవోపేతంగా జరిపించారు. అందరి సహకారంతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని గద్దెనుంచి ఆలయానికి ప్రవేశం చేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జామిలోని చుక్కవీదిలో ఆలయ పూజారి ఇంటినుంచి గద్దెనుంచి కిందకు దించిన అమ్మవారిని ఉపసర్పంచ్ అల్లు పద్మ, అల్లు సత్యాజీ దంపతులు ముందుగా పూజాకార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి 9గంటలకు వేదపండితుల ముహూర్తం మేరకు అమ్మవారు ఆవహించిన పూజారులు గద్దెనుంచి బయలు దేరారు. అమ్మవారి ఊరేగింపును గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగనిరీతిలో నిర్వహించారు. దారి పొడుగునా మేళతాళాలు,డిజె సౌండ్స్తోపాటు అమ్మవారికి ప్రీతిపాత్రమైన డప్పు వాయిద్యాలతో పాటు వివిధ రకాల వేషధారణలు, పులివేషాలతు,భారీఎత్తున బాణాసంచా కాల్పులతో ఊరేగింపు నిర్వహించారు. ఉపసర్పంచ్ అల్లు పద్మ స్వయంగా ఊరేగింపును పర్యవేక్షణ చేసారు. ఊరేగింపులో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జామి పోలీసులు ఎస్ఐ వీరబాబు ఆద్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రారంభం

అమ్మవారి జాతరలో స్వచ్ఛంద సంస్థల సేవలు ఎక్కువగా ఉంటాయి. ఈఏడాది తొలేళ్ళ ఉత్సవం రోజునే పలువురు పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అమ్మవారి ఆలయానికి వెళ్ళే రహదారిలో వైసీపీ యువజన నేత అల్లు అవినాష్ పలు చోట్ల తాగునీటి సదుపాయాన్ని భక్తులకు కల్పించారు. అలాగే స్థానిక పంచాయతీ తరుపున చలివేంద్రాలను ఏర్పాటు చేసారు. బస్టాండ్ లో ఆశపు మహేష్ ప్రసాదాన్ని భక్తులకు అందజేసారు. జెడి.వలస రహదారిలో ఉపాధ్యాయులు పత్రి అప్పారావు పులిహోర వితరణ చేపట్టారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అల్లు పద్మ, సత్యాజీ దంపతులు

వైకాపా ని గద్దె దింపటమే ధ్యేయం

జనసేనలో చేరిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: వైకాపాని గద్దె దింపటమే ధ్యేయమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి అన్నారు. వైకాపా పాలనలో విసుగు చెంది జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నాయకులు జనసేన పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో స్థానిక 8వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి, విజయనగరం జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తురాల శ్రీనివాస్ శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో 50 కుటుంబాలతో జనసేన పార్టీలో చేరారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరానని తెలియజేశారు. అదేవిధంగా విజయనగరం మండలం జమ్మినారాయణపురం గ్రామం నుంచి ఇందు తమ సహచరులతో కలిసి యశస్వి గారి చేతులమీదుగా జనసేన పార్టీ లో చేరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి : స్వతంత్ర అభ్యర్థి గీతారాణి

విశాలాంధ్ర-కురుపాం : ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి... నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హిజ్రాల సంఘం నాయకురాలు ఎ.గీతారాణి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో గల ఆర్టిన్ కాంప్లెక్స్ వద్ద గిరిజన సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశం అయి ఎన్నికల్లో పోటీకి కార్యాచరణ ప్రణాళికను చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన గిరిజనులు, హిజ్రాలకు తీవ్ర అన్యాయం జరిగిందని నియోజకర్గంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని ఆదివాసీ యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారనీ అలాగే రేషన్ కార్డులు, ఇళ్లు, చదువుకున్న హిజ్రాలకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నేటికి చేయలేదన్నారు. అవకాశం ఇస్తే రానున్న ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు గారి 123 వ జయంతి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంథాలయం లో శనివారం పొట్టి శ్రీరాములు గారి జయంతి ఘనంగా నిర్వహించడం అయింది. ఈయన ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించారు అమర జీవి అయిన మహాపురుషుడు ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవాడు.మహాత్మా గాంధి బోధించిన సత్యము, అహింస, హరి జనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు.ఈయన జననం 1901 మార్చి 16న పడమటి పల్లి నెల్లూరు జిల్లాలో జన్మించారు అని స్థానిక గ్రంథాలయ అధికారి సి.హెచ్ కృష్ణ మూర్తి సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్ర భవిష్యత్ మార్పు

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి

-జి.టి పేటలో 200 -జయతిలో 30 మంది టిడిపి లో చేరిక

విశాలాంధ్ర-మెంటాడ: ఏపి భవిష్యత్ చంద్రబాబు తోనే మారనుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు,సాలూరు టిడిపి అభ్యర్థి సంధ్యారాణి అన్నారు. శనివారం జి. టి పేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో సంధ్యారాణి పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు.వైసీపీ కు బుద్ది చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

టిడిపి లో చేరిక: వైసీపీ ను వీడి టిడిపి లోకి జి టి పేట లో మాజీ ఎంపీటీసీ చింతాడ అప్పల నరసమ్మ, పంచాయతీ వార్డు మెంబర్ దాకారపు సత్యం తోపాటు 200 మంది, జయతి గ్రామానికి చెందిన చాపాన నారాయణ రావు తోపాటు 30 కుటుంబాలు టిడిపి లో చేరాయి.వారికి సంధ్యారాణి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు సి.హెచ్ వెంకటరావు,అన్నవరం సిద్దల లక్ష్మీయం.పి.టి.సి, సర్పంచ్ చొక్కాకు పైడిరాజు రెడ్డి ఎర్రినాయుడు, ముసలి నాయుడు,రెడ్డి ఆదినారాయణ, చొక్కాకు సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట మేజిస్ట్రేట్ కోర్టులో 50 కేసులు పరిష్కారం..

సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 100 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపు కోట న్యాయస్థాన ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తి సబ్బవరపు వాణి నేతృత్వంలో 50 సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించారు. కాగా ఈ 50 కేసులు కూడా దీర్ఘకాలికంగా న్యాయస్థానంలో పెండింగులో ఉన్న కేసులుగా గుర్తింపబడినవని, వీటిలో సివిల్ కేసులు 13, చెక్ బౌన్స్ కేసులు 10, మనోవర్తి కేసులు 2, వివిధ తగాదాలకు సంబంధించిన కేసులు 25గా న్యాయమూర్తి వాణి తెలియజేశారు. ఈ లోక్ అదాలతో జూనియర్ సివిల్ జడ్జ్ మరియు శృంగవరపుకోట మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ కుమారి సబ్బవరపు వాణి, మెంబర్లుగా న్యాయవాదులు జి.చిట్టిబాబు, ఎం.అప్పారావులు వ్యవహరించారు. ఈ జాతీయలోక్ అదాలతో ఏపీపీ పప్పు కేశవరావు, న్యాయవాదుల సంఘ కార్యదర్శి డబ్ల్యు.ఎన్.శర్మ, సీనియర్ న్యాయవాదులు ఎం.దుర్గాప్రసాద్, ఎన్వీవీ దాసు, బి.త్రిమూర్తులు, మామిడి చంద్రశేఖర్, వారాది ఈశ్వరరావు, ఆర్.సత్య నారాయణ, బి.సత్యనారాయణ, టీవీఎస్ రామారావు, సీహెచ్ ఆర్ ఏ నాయుడు, సంతోష్, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఎస్.కోట సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, పెట్టి కేసులు మొత్తం 100కేసులను ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పరిష్కరించారు.

సరిహద్దులో ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-కొమరాడ :ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో కోనేరు దగ్గర శనివారం ఒరిస్సా నుంచి వచ్చిన వాహనాలను తాసిల్దార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ ఆర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత నుండి ఎన్నికలు కూడా అమలులో ఉంటుంది కాబట్టి రాజకీయ నాయకులు ఫోటోలు బ్యానర్లు ఎక్కడ కూడా ఒక చిన్న ఫోటో కూడా కనిపించడానికి వీలులేదని కింద సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు ఎన్నికల కోడ్ ని అతికించి ఏ ఒక్క రాజకీయ నాయకులు విరుద్ధంగా వెళితే చట్ట పరంగా చర్యలు తప్పదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివయ్య రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు పోలీస్ సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో 6 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-కురుపాం : శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్ లో కురుపాం కోర్టుకు సంబంధించి 6 కేసులు పరిష్కారం అయినట్టు ప్రెసిడింగ్ అధికారి మరియు లోక్ అదాలత్ చైర్మన్ అయిన ఎ.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మనోవర్తి కేసు, ఐదు క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యావి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపి చంద్రకుమార్, న్యాయవాదులు బరాటం చంద్రమౌళి, జి. శశిభూషన్, పరశురాం అధిక సంఖ్యలో కక్షి దారులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజి : 3
విజయనగరం
పార్వతీపురం మన్యం
ఆదివారం 17 , మార్చి 2024

తక్షణం అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తన నియమావళి

రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: భారత ఎన్ని కల సంఘం 2024 సాదారణ ఎన్ని కలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయనగరం జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం నెం-19 శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ శనివారం వెల్లడించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారు లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు పేర్లు, వారి ఫోటోలు 24 గంటల్లోగా తొలగించాలని, పబ్లిక్ స్థలాలో ఉన్న రాజకీయ పార్టీ జెండాలు, ప్రజా ప్రతినిధులు పేర్లు మరియు ఫొటోస్ తో ఉన్న బ్యానర్లు 48 గంటలు లోగా తోలగించాలన్నారు. అనుమతి లేని, ప్రైవేట్ వ్యక్తుల ఇండ్లపై ఉన్న రాజకీయ పార్టీ జెండాలు, బ్యానర్లు, స్టిక్కర్లు 72 గంటలు లోగా తొలగించాలి. సాధారణ ఎన్నికలు పూర్తయినంత వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు.

జాతీయ లోక్ ఆదాలత్ కు విశేష స్పందన

-రాజీమార్గం ద్వారా 137 కేసులు పరిష్కారం
- సత్వర న్యాయానికి జాతీయ లోక్ ఆదాలత్
-పార్వతిపురం జిల్లా అడిషనల్ జడ్జి యజ్ఞ నారాయణ

విశాలాంధ్ర-బొబ్బిలి : సత్వర న్యాయానికి జాతీయ లోక్ ఆదాలత్ లో ఇరు వర్గాలు రాజీమార్గంలో కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని పార్వతీపురం జిల్లా అడిషనల్ జడ్జి జి యజ్ఞ నారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోర్టులో జాతీయ లోక్ ఆదాలత్ ను సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ టీ వాసుదేవన్ ఆధ్వర్యంలో మూడు బెంచ్ లు ద్వారా 137 కేసులు పరిష్కారం చేశారు. ఒక లక్ష అరవై ఏడు వేల 115 రూపాయలు ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్ లో పార్వతీపురం జిల్లా అడిషనల్ జడ్జి సీనియర్ సివిల్ జడ్జి జి యజ్ఞ నారాయణ , న్యాయవాది షణ్ముఖరావు, ఒక ఒక బెంచిగాను, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సరోజనమ్మ, న్యాయవాది ఎల్ వి ప్రసన్నకుమార్ , మరో బెంచిగాను, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిణీ రావు, న్యాయవాది డి లక్ష్మీ దీపావళి, బెంచిగా ఏర్పడి కేసుల్లో పరిష్కారం చేశారు. సివిల్ కేసులు 17, సివిల్ కేసులు టైటిల్ మూడు, ఎగ్జిక్యూటివ్ ఈపీ లు మూడు, చెక్ బౌన్స్ తొమ్మిది, పిలుపు దావా 1, మనోవర్తి మూడు, గృహహింస రెండు, క్రిమినల్ కేసుల 50, ఎక్సైజ్ కేసుల ఐదు, ప్రీ లిటిగేషన్ కేసుల 38, బ్యాంక్ కేసులు ఆరు, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కారం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీపురం జిల్లా అడిషనల్ జిల్లా జడ్జి సీనియర్ సివిల్ జడ్జి జి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ ప్రజలు సత్వర న్యాయానికి జాతీయ లోక్ ఆదాలత్ లో కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన సమయంతో పాటు డబ్బా ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గంటి గోపాలకృష్ణ శర్మ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం పై అవగాహన

విశాలాంధ్ర-వంగర : పోషికాహార ప్రత్యక్షంలో భాగంగా వంగర మండలం వంగరసెక్టర్. తలగాం అంగన్వాడి 1 అంగన్వాడి 2 అంగన్వాడీ కార్యకర్తలు బూడిద లలిత. బూరాడ విజయకుమారి తలగాం గ్రామంలో శనివారం. పౌష్టికాహారంపై ర్యాలీ నిర్వహించారు. గ్రామములో బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం విశిష్టతపై అవగాహనకల్పించారు .వీరుమాట్లాడుతూ గర్భవతులు బాలింతలకు మూడు నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు వంటి పోషణతో .కూడినటువంటి పదార్థాలను తీసుకోవాలని సూచించారు. గర్భవతి నుండి రెండు సంవత్సరాలు పిల్లలకు వారి పోషణ పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో. తలగాంస్కూల్ హెచ్ఎం చంద్రమౌళి. బుజ్జి మాస్టరు .గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంబంగి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-బొబ్బిలి: పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఆపదలో అండగా ఉంటుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. నియోజకవర్గంలో పలు ఆరోగ్య సమస్యలుతో బాధపడుతున్న పలువురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శంబంగి అందజేశారు. నియోజకవర్గంలో 38 మంది లబ్ధిదారులకు గాను 40లక్షల51వేల రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంతో ఎందరో పేదలు ఉచిత వైద్యం పొందుతుంటే మరోవైపు సీఎం సహాయ నిధి ద్వారా అండగా నిలవడం దేశంలో ఎక్కడా లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో బొబ్బిలి నియోజకవర్గానికి సీఎం సహాయ నిధి ద్వారా 153 మందికి గాను 1కోటి 45లక్షల 34 వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ రావు, జి రమాదేవి, కౌన్సిల్ సభ్యులు తెంటు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

గేట్ లో అల్ఇండియా 898 ర్యాంక్ సాధించిన చాణక్య విహార్

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని కొండ గంగూపూడి గ్రామస్తుడు,ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చల్లా జగన్ కుమారుడు చాణక్య విహార్ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గేట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ లో 898 ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.చల్లా చాణక్యవిహార్ 6వ తరగతి లోనే నవోదయ ఎంట్రన్స్ లో ప్రతిభ కనబరిచి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు శృంగవరపుకోట మండలం కిల్తంపాలెం నవోదయలో చదివి అనంతరం ఇంటర్మీడియట్ విజయవాడలో చదివి 980 మార్కులు సాధించి, జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ లో 8 వేలు ర్యాంకు సాధించి తంజావూర్ లోని శాస్త్ర యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీర్ గా ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యాడు,క్యాంపస్ ఎంట్రీ లోనే ఇన్ఫోసిస్ లో ఉద్యోగం చేసి సంతృప్తినివ్వక తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గేటు ఎగ్జామ్ రాసి ఐఐటీలో ఎంటెక్ చేయాలనే తపన తనతో గేటు ఎగ్జామ్ రాసానన్నాడు. ఈ ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులు బంధువులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చల్లా జగన్ చిన్న కుమారుడు జోద్పూర్ ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా విద్యను పూర్తి చేసి ఢిల్లీలో ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు.

టీడీపీ అభ్యర్థి ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు నియోజకవర్గ తెదేపా,జనసేన,బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి గుమ్మిడి.సంధ్యారాణి శనివారం ఎన్నికల ప్రచారాన్ని ఆరంభించారు.గురువారం ప్రచార రథాన్ని ప్రారంభించిన తరువాత తొలిసారిగా ఆనవాయితీ ప్రకారం శివరాంపురం గ్రామం నుండి ప్రచారం ప్రారంభించారు. ముందుగా శివరాంపురం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామంలో ఉన్న ఆలయం లో ప్రత్యేక పూజలు కావించారు.మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేష్,తెదేపా సీనియర్ నాయకులు కరిబుగత.భాస్కరరావు లతో కలసి ప్రచార రథంలో గ్రామంలో ప్రచారం నిర్వహించారు.గ్రామంలో యువత,మహిళలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.పూలమాలలు వేసి అడుగడుగున హారతిలు అందించి తమ అభిమానాన్ని చాటారు.ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు మత్స.శ్యాం,కృష్ణ,బందాపు.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభికలు సందర్శన చేసి పరిశీలించారు. కంట్రోల్ రూం 24గంటలపాటు పనిచేయలని,కంట్రోల్ రూం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారితో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అమలులోకి ఎన్నికల నియమావళి



జిల్లాలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల నోడల్ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ప్రకటించిన వెంటనే ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని చెప్పారు. ఎన్నికల నియమావళి అమలు అధికారులు తక్షణం చర్యలు తీసుకుని పటిష్టంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. జూన్ 6వరకు ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని తెలిపారు.

మీ ఆదరణే నా విజయానికి నిదర్శనం

జనసేన టిడిపి బిజెపి నెల్లిమర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల రూరల్: మీరు నాపై చూపించే ఆదరణ నా విజయానికి నిదర్శనమని నెల్లిమర్ల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి అన్నారు. నెల్లిమర్ల మండలంలోని కొత్తపేట పంచాయతీలో శనివారం పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ . ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దదింపాలని ప్రజలను కోరుతున్నామన్నారు. నెల్లిమర్ల నియోజవర్గాన్ని పారిశ్రామిక అభివృద్ధి దిశగా తీసుకువెళ్తానని, నియోజకవర్గం లోని యువతకి ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాటిచ్చారు. మీ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై తాను పరిష్కార దిశగా అడుగులు వేస్తానని, మీ బిడ్డలకు బంగారు భవిష్యత్తు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని తెలియజేశారు.అందుకు మీరంతా "గాజు గ్లాసు" గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు . ప్రతి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకొని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య విఘాతానికి పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: నగరంలో పారిశుద్ధ్య విఘాతానికి పాల్పడితే చర్యలు తప్పవని నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు హెచ్చరించారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాలలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుందో గమనించారు. పారిశుధ్య విధానం ఏ విధంగా ఉందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే దాసన్నపేటలో కొన్ని దుకాణాల ప్రాంతాలను పరిశీలించారు. కొంతమంది దుకాణదారులు చెత్తాచెదారాలను రహదారులపై విచ్చలవిడిగా వేయడంతో మందలించి అపరాధ రుసుమును విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతా నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ విషయంలో ఎవరు అతిక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణదారులు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తాచెదారాల ను రోడ్లపై వేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అవసరమైతే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి

రేవాళ్లపాలెంలో ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు ప్రకటించినందుకు కడుబండి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.కోటకు చెందిన పార్టీ నాయకులతో కలిసి శ్రీముత్యాలమ్మ, దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకుని కడుబండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తను చేపట్టిన శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమ పార్టీని మళ్లీ గెలిపిస్తుందని కడుబండి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రములో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేశారు. బైక్ ర్యాలీగా రేవాళ్లపాలెం గ్రామానికి తరలివెళ్లి ఎన్నికల ప్రచారాన్ని కడుబండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాకాడ రాంబాబు, మోపాడ కుమార్, కూనిరెడ్డి వెంకటారావు, పినిశెట్టి వెంకటరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గం బాడింగి మండలం అనవరం గ్రామానికి చెందినతామాడ అప్పలస్వామి (66) ఈనెల 15న గొల్లది గ్రామము లో వివాహ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా బొబ్బిలి పట్టణం ఇందిరమ్మ కాలనీలో రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు బొబ్బిలి ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ బి ఈశ్వరరావు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు విలేకరులకు తెలిపారు.

సిర్లిపోతన్న జాతరకు సర్వంసిద్ధం

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలో నేడు ఆదివారం జరగనున్న సిర్లిపోతన్న(ఎల్లమ్మతల్లి) జాతరకు సర్వం సిద్ధం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతీ యేటా శివరాత్రితరువాత సిర్లి పోతన్న జాతర జరగడం గమనార్హం. ఇదిలా ఉండగా సిర్లిజాతర దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రం చేసినట్లు సర్పంచ్ తేరేజమ్మ చెప్పారు. ఆదివారం సిర్లిఅమ్మవారిని అంతా దర్శించుకొని ఆయురారోగ్యాలు పొందాలని కమిటీ అధ్యక్షులు చెలికాని వెంకట గోపాల కృష్ణ తెలిపారు.అమ్మవారిని గుడ్లు,ఉలవలు, బియ్యం, అరటిపండుతో దర్శించుకోవాలని కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు, రేపు భీమసింగి ఎల్లమ్మ జాతర

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మతల్లి జాతరను ఆదివారం, సోమవారం రోజులలో నిర్వహించ నున్నామని ఆలయ కమిటీ తెలిపింది. 17న అమ్మవారి పుట్ట పూజతోపాటు తొలేళ్ళ సంభరం నిర్వహిస్తామన్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసామన్నారు. 8న ఆతర నిర్వహిస్తున్నట్లు, అదే రొఓజుల మధ్యాహ్నం ఎడ్లబళ్ళ వరుగు పందాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజున రాత్రి గ్రామంలో పలు ప్రాంతాలలో డాన్స్ కార్యక్రమాలను ఏర్పాటు చేసామన్నారు.

రూ.2లక్షల సీఎం సహాయనిధిని అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని నీలకంఠరాజపురం శివారు భర్తవానిపాలెం గ్రామానికీ చెందిన పోతలనాయుడు పాము కాటుకు గురై ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేసిన సిఫారసు మేరకు రెండు లక్షల రూపాయల సీఎం సహాయనిధి మంజూరు కాగా శనివారం ఉదయం బాధితుడు పోతల నాయుడుకు ఎమ్మెల్యే కడుబండి రూ. 2లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు, ఎస్ కె ఆర్ పురం ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, వైసీపీ నాయకులు బుద్ధ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల దృష్ట్యా స్పందన కార్యక్రమం ఉండదు

విశాలాంధ్ర-బెలగాం : ఎన్నికల కోడ్ వచ్చిన దృష్ట్యా స్పందన కార్యక్రమం సోమవారం ఉండదని ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కోడ్ శనివారం నుండి అమలులోకి వచ్చిందని, కావున తదుపరి ఉత్తర్వుల వరకు స్పందన కార్యక్రమం ఉండదని ప్రజలు దీనిని గమనించాలని కోరారు.

ఘనంగా ముత్యాలమ్మ తల్లి 8వ వార్షికోత్సవం.

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పాటూరు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తెల్లవారుజాము నుండి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎడువాక వెంకటరమణ, పల్లి జనాలు, సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

అదాలత్ ను సద్వినియోగపరుచుకోవాలి

న్యాయమూర్తి బాబు

విశాలాంధ్ర-రాజాం: లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం చేసుకోవడంద్వారా మంచి సమాజం ఏర్పాటు చేసుకోవచ్చునని రాజాం సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంఘం చైర్మన్ శ్రీ ఎం. బాబు అన్నారు. శనివారం స్థానిక కోర్టుల సముదాయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీ మార్గం రాజమార్గం అని అన్నారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రీ పిఎస్వీబి కృష్ణ సాయి తేజ, రాజాం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కె. రమణమూర్తి, గవర్నమెంట్ ప్లీడర్ ఎస్. పోలారావు, వైస్ ప్రెసిడెంట్ డి. భవాని ప్రసాదరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సూర్యకుమార్, సీనియర్ న్యాయవాది రెడ్డి రామమూర్తి, సభ్యులు ఎస్. జయలక్ష్మి, ఎం. శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గరివిడి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాపుశంభాం లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరికి ఆ గ్రామ పెద్దలు లెంక శ్రీరాములు విద్యార్థులందరినీ ఆశీర్వదించి, పరీక్షలు రాయడానికి అవసరమైన ప్లాంకు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బరు, స్కేలు కలిపిన కిట్లను (సుమారు 5000 రూపాయల విలువైన మెటీరియల్ ను) విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రాము ,పాఠశాల సోషల్ టీచర్ బి అనంతరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. మోహన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వంగర : నవజీవన్ తిరుపతి వారి ఆర్థిక సహాయంతో. జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే 18వ తేదీ అనగా సోమవారం. వంగర వివేక మాస్టర్ మైండ్ హై స్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్వచ్ఛంద స్పందన సేవా సంస్థ అధ్యక్షులు సాదెం.వెంకటరమణ తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి మండలంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రజాగళం'

-బహిరంగ సభను విజయవంతం చేయాలి
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బీజేపీ నేతల అధ్యక్షతన చిలకలూరిపేట బొప్పడి ప్రాంగణంలో ఆదివారం మధ్యాహ్నం జరగబోయే ఉమ్మడి చారిత్రాత్మక బహిరంగ సభకు శృంగవరపుకోట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఎస్.కోటలోని వారి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లగుడు రవి కుమార్ (జామి టీడీపీ మండలం పార్టీ అధ్యక్షులు), గొరపల్లి రాము (కొత్తవలస టీడీపీ మండలం పార్టీ అధ్యక్షులు), రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), రెడ్డి పైడి బాబు (మాజీ మండల పార్టీ అధ్యక్షులు-జామి), గుమ్మడి భారతి (నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు), ఇప్పాక త్రివేణి (జామి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్), తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వివాహిత మెడలో పుస్తెలతాడు చోరీ

విశాలాంధ్ర-రామభద్రపురం : ఒక వివాహిత మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడు చోరీకిగురైందని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమలరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో సోంపురం రోడ్డులో రుద్రాక్షల సత్యనారాయణ, అరుణ దంపతులు ఇంటిలోకి గుర్తు తెలియని దుండగులు మొఖానికి మాస్కులు ధరించి నలుపు రంగు దుస్తులు ధరించి ముగ్గురు వ్యక్తులు తాళాలు పగల కొట్టి లోపలికి ప్రవేశించారు. భర్త సత్యనారాయణ మెడపై కత్తి పెట్టి భార్య మెడలో ఉన్న పుస్తెలతాడును బలవంతంగా తెంపేశారు. భర్త సత్యనారాయణ చేతులపై కత్తితో స్వల్పంగా దాడి చేసి గాయపరిచారు. అతను సెల్ ఫోన్ లాక్కొని పగలగొట్టారు. అదే సమయంలో అటువైపు నుంచి ఏదో ఒక వాహనం రావడంతో ఆ వాహనానికి సంబంధించిన లైట్లు దొంగలు గుర్తించారు. పోలీసులు వస్తున్నారు అనుకోని అక్కడినుంచి దొంగలు పరారయ్యారు . అనంతరం సత్యనారాయణ అతని యొక్క బంధువు అయినా సీఐ లీలయ్య కు చోరీ విషయంపై తెలియపరిచాడు. తక్షణమే బొబ్బిలి సిఐకు ఫోన్లో విషయం అంతా తెలియపరిచారు. వెంటనే సిఐ స్పందించి హుటాహుటిన ఘటనా స్థలం కు బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు తో చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. విజయనగరం నుంచి ప్రత్యేక బృందాలను రప్పించి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తలుపులకు ఉన్న వేలిముద్రలు సేకరించారు. డాగ్ స్క్వాడ్ తో పరిసర ప్రాంతాలంతా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అలాగే నిందితులను గుర్తించే పనిలో ఉన్నామని అన్నారు. అలాగే నిందితుల ముగ్గురు హిందీలో మాట్లాడారని అన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ ఏ ఎస్ ఐ అప్పారావు, చిన్నారావు, హెడ్ కానిస్టేబుల్ నారాయణరావు, సత్యనారాయణ, వెంకటరమణ, కానిస్టేబుల్ విష్ణు, సురేంద్ర, మచ్చయ్య రమేష్ పాల్గొన్నారు.

సీతంలో ప్రపంచ నిద్ర దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా, ఈ ఏడాది థీమ్ అయిన "స్లీప్ ఈక్విటీ ఫర్ గ్లోబల్ హెల్త్" పై సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రా మెడికల్ కాలేజీ సైకియాట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. మాధవి లత విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక మరియు మానసిక ఆరోగ్యం పై నిద్ర ప్రభావం విలువైన దృక్కోణాలను తెలియజేశారు. ఆరోగ్యకరమైన నిద్ర అలవాట్లను ప్రోత్సహించడంలో అవగాహన కల్పించారు. నిద్ర యొక్క అవసరాన్ని సవివరంగా వివరించారు. సీతం డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు ప్రసంగిస్తూ నిద్ర సంబంధిత సవాళ్ళను సమర్థవంతంగా పరిష్కరించడానికి విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విధాన రూపకర్తల సహకార ప్రయత్నాల అవసరాన్ని వివరించారు. సీతం కళాశాలలో విద్యార్థులు అకడమిక్ ఎక్సలెన్స్ ను మాత్రమే కాకుండా సంపూర్ణ శ్రేయస్సును కూడా పెంపొందించుకునేలా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి విద్యార్థులను ఉద్దేశిస్తూ, ప్రపంచం ఆధునిక జీవన సంక్లిష్టతలతో పోరాడుతూనే ఉందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రపంచ ఆరోగ్యానికి ప్రాథమిక స్తంభాలని, దీని ద్వారా విద్యార్థులకు నిద్ర ప్రాధాన్యతను తెలియజేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి హెచ్ వెంకటలక్ష్మి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. జి.రవి కిషోర్, ఇంచార్జి ఎమ్. భార్గవి, ఇతరఅధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-భోగాపురం : తాళం వేసిఉన్న ఇంటిలో చోరీ జరిగిన సంఘటన భోగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. భోగాపురం గ్రామంలో పాటి వీధికి చెందిన వరుపుల వాసు దేవరావు ఇంట్లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం భోగాపురం గ్రామంలో నివసిస్తున్న వరుపులు వాసుదేవరావు తన కుటుంబంతో అతని అత్తవారి గ్రామం అయిన ఎస్.కోటకు వెళ్లారు. వీరు వుంటున్న మొదటి అంతస్తు లో రాత్రి ఎవరూ లేకపోవడంతో రాత్రి సమయంలో చోరీ చేసిన వ్యక్తులు తలుపు గడియలు విరిచి ఇంట్లో ఉన్న సుమారు 8 తులాల బంగారం ను చోరీ చేసినట్లు బాధితుడు వాసుదేవరావు తెలిపారు. అయితే ఉదయాన్నే వాసుదేవరావు తమ్ముడు రెండవ అంతస్తులో రాత్రి నిద్రించి ఉదయాన్నే క్రిందకి దిగు సమయంలో తలుపు తెరిచి ఉండడాన్ని చూసి అనుమానించి పోలీసులు దృష్టికి తీసుకొచ్చినట్లు భోగాపురం సిఐ రవికుమార్ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే నేర ప్రాంతాన్ని శోధించడానికి క్లూస్ టీమ్ ను రప్పించినట్టు ఆయన తెలిపారు.

సీతానగరం నూతన తహశీల్దార్ గా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక మండల తహశీల్దార్ గా ఏ.శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇంతవరకు ఇక్కడ తహశీల్దార్గా పనిచేసిన జనార్ధనరావుకు బలిజిపేట మండల తహశీల్దార్గా బదిలీ జరగింది.జనార్ధనరావు బలిజిపేట మండల తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. వారిని రెండు కార్యాలయాల రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ముఖ్య అతిథిగా హాజరై, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ మాట్లాడుతూ - ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేసారన్నారు. మహాత్మా గాంధీ భోదించిన సత్యం, అహింసా, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు వారి బాధలపై ఉద్యమించి, భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి, అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములు మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ అన్నారు. అనంతరం, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఆర్.రమేష్ కుమార్, ఎన్. గోపాల నాయుడు, టి.భగవాన్, ఎస్ఐ గణేష్, ఆర్.ఎస్.ఐలు కే.వరప్రసాద్, బి.సూర్యనారాయణ, టి. రామారావు, ఎం.డి. ముబారక్ ఆలీ, ఐ. మంగలక్ష్మి, ఆర్మ్ డ్ రిజర్వు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించారు.